# జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం

అనంతపురం, ఆగస్టు 31 అనంత సూర్య : వైయస్ జగన్మోహన్ రెడ్డి అంటే ఒక నమ్మకమని.. చంద్రబాబు అంటే మోసమని వైఎస్ఆర్సిపి యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని 23, 24, 25 డివిజన్లలో 40, 41, 42, 43 సచివాలయాల పరిధిలో ఉన్న యువజన విభాగం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ విభాగం బలోపేతం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా యువజన , ట్రేడ్ విభాగలను బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందిందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. త్వరలో జరిగే స్థానిక



సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తును గుర్తింపు ఉంటుంది భరోసా ఇచ్చారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నాడని విమర్శించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేశారని కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. సూపర్ సెక్స్ పేరుతో ప్రజలను సూపర్ చీటింగ్ చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా త్వరలోనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంపంగి రామాంజనేయులు, వార్డు కన్వీనర్ నిజాం, 25వ డివిజన్ కన్వీనర్ విజయసింహారెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్ పీర, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే చిరంజీవి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, యువజన విభాగం టౌన్ వైస్ ప్రెసిడెంట్ వినీత్, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి హర్షవర్ధన్ , యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మసూద్, సోషల్ మీడియా నగర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భరద్వాజ హత్య కేసులో.. నిందితుల కోసం పోలీసులు గాలింపు

## - అక్రమ సంబంధం కారణంతోనే దారుణ హత్య ?

## - లేక ఆర్థిక లావాదేవీలా ?



అనంతపురం క్రైం ప్రతినిధి, ఆగస్టు 31 అనంత సూర్య : రూరల్ పరిధిలోని బళ్లారి రోడ్డులోని ఆరాధ్య హోమ్స్ సమీప ప్రాంతంలో సంచలనం రేకెత్తిన భరద్వాజ హత్య ఘటన చోటుచేసుకుంది. అక్రమ సంబంధం కారణంతోనే హత్యా ? లేక ఆర్థిక లావాదేవీలా ? అనే కారణాలు తెలియరాలేదు. పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు డీఎస్పీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ శ్రీకాంత్ యాదవ్ పర్యవేక్షణలో.. భరద్వాజ హత్య కేసులోని నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసు వర్గాల ద్వారా సమాచారం. ఈ హత్య ఘటనకు సంబంధించి సంఘటన స్థల ప్రాంతంలో సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు, హత్య కేసులో నిందితుల కోసం సీసీ కెమెరాలతో పాటు సెల్ఫోన్ టెక్నాలజీతో పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. ఘటనరోజే రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సంబంధిత పోలీసులు తెలియజేశారు..

# పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదు

## - జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్

అనంతపురం, ఆగస్టు 31 ( అనంత సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, పిజిఆర్ఎస్ లో వచ్చే అర్జీలను నాణ్యతతో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా ఉన్నతాధికారులు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అధికారులు ప్రజల



అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పిజిఆర్ఎస్ సమావేశానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ వారికి అర్థమయ్యే విధంగా స్పష్టంగా ఇవ్వాలని అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువు లోపల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేసి అర్జీదారునికి రసీదు ఇవ్వాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రెవెన్యూ క్లినిక్ కు 255, నాన్ రెవెన్యూ 231 అర్జీలు వచ్చాయి ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించండి...



అనంతపురం క్రైం ప్రతినిధి, ఆగస్టు 31 అనంత సూర్య : జిల్లాలోని రైతుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కడప దామోదర్ విన్నవించారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ను కోరారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కడప దామోదర్, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ తెగదొడ్డి తిమ్మారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, రాజేంద్ర, కిసాన్ మోర్చా సోషల్ మీడియా కో-కన్వీనర్ ముక్తానంద, తదితరులు పాల్గొన్నారు.

# నడ్డాను కలిసిన బీజేపీ జాతీయ పార్టీ విభాగాల సహ సమన్వయకర్త విష్ణు వర్ధన్ రెడ్డి

న్యూఢిల్లీ: ఆగస్టు 31:( అనంత సూర్య): బీజేపీ పూర్వ జాతీయ అధ్యక్షుడు, ప్రస్తుత కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డాను బీజేపీ జాతీయ పార్టీ విభాగాల సహ సమన్వయకర్త విష్ణు వర్ధన్ రెడ్డి సోమవారం ఢిల్లీలోని నడ్డా అధికార నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విష్ణు వర్ధన్ రెడ్డిని ఈ సందర్భంగా జె.పి. నడ్డా అభినందించారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పార్టీ సెల్స్, ఇతర విభాగాలు చేపట్టాల్సిన కార్యక్రమాలపై పలు కీలక సూచనలు చేసినట్లు విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. పార్టీ సెల్స్ ద్వారా నూతన వర్గాలను పార్టీకి ఉపయోగపడేలా అనుసంధానం చేయాలని నడ్డా సూచించినట్లు ఆయన వెల్లడించారు. రాజకీయంగా ఆసక్తి కలిగి, ప్రజా జీవితంలో చురుకుగా ఉన్న పలువురు ప్రముఖులను సెల్స్ ద్వారా పార్టీలోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేయాలని సూచించారని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన వ్యక్తులకు పార్టీ సెల్స్లో అవకాశం కల్పించి, వారి ప్రతిభను పార్టీ కార్యక్రమాలకు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని నడ్డా సూచించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా పార్టీ సెల్స్, ఇతర విభాగాలను మరింత బలోపేతం చేసి, అన్ని రాష్ట్రాల్లో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని నడ్డా సూచించినట్లు విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గతంలో తాను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలోని పలు విషయాలను నడ్డా గుర్తు చేసుకున్నారని విష్ణువర్ధన్



రెడ్డి మీడియాతో చెప్పారు. తనను అభినందించి, విలువైన సూచనలు, సహకారం అందించిన జె.పి. నడ్డాకు కృతజ్ఞతలు తెలిపినట్లు విష్ణు వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నడ్డా మార్గదర్శకత్వంతో పార్టీ జాతీయ అన్ని సెల్స్ విభాగాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

పుట్టపర్తి,ఆగస్టు,31 ( అనంత సూర్య ) : ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=ా) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల



వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 264 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,డిఆర్ఓ కొండయ్య,పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల ఫిర్యాదులపై తక్షణ చర్యలు ...

## పోలీస్ PGRSలో 85 వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీస్



అనంత క్రైమ్, ఆగస్టు 31 అనంత సూర్య ): ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=ా)కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు చట్టపరిధిలో త్వరితగతిన న్యాయం చేయాలని లిజిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఐపీస్ జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించినగ్రా+=ా కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. 85 ఫిర్యాదుల స్వీకరణలి : జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ మొత్తం 85 పిటిషన్లను స్వీకరించారు. ఫిర్యాదుల రకాలులి : కుటుంబ సమస్యలు, భూవివాదాలు, రస్తా తగాదాలు, ఆర్థిక మోసాలు, తదితర అంశాలపై బాధితులు ఎస్పీకి వినతులు సమర్పించారు. కాలపరిమితిలో పరిష్కారం పిటిషన్లను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లను (ూనూ) ఎస్పీ ఆదేశించారు. బాధ్యతాయుత సేవలులి : బాధితులకు పోలీస్ శాఖపై నమ్మకం పెరిగేలా అధికారులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో గ్రా+=ా కు విచ్చేసిన పిటీషనర్లు, మరియు వారి సహాయకులకు ఉచితంగా భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నాగభూషణం, మహిళా డీఎస్పీ శివప్రసాద్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ అమలులో జిల్లా టాప్ లో నిలవాలి

## ప్రతి ఒక్కరూ పోటీతత్వంతో పని చేయాలి

అనంత కలెక్టరేట్, ఆగస్టు 31:( అనంత సూర్య ) : జిల్లాలో సజావుగా ఎస్ఐఆర్ ను నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ అభినందన. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026) అమలులో జిల్లా మంచి పేరు తెచ్చుకుని రాష్ట్రంలోనే టాప్ లో నిలవాలని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ మరియు ఆంధ్రప్రదేశ్ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణ గోదావరి కెనాల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సి.కిషోర్ కుమార్ ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు.



అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026)పై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తో కలిసి అనంతపురం జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ మరియు ఆంధ్రప్రదేశ్ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణ గోదావరి కెనాల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సి.కిషోర్ కుమార్ ఐ.ఏ.ఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలో సజావుగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026)ను నిర్వహించినందుకు, బాగా పని చేసినందుకు జిల్లా కలెక్టర్ ను జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ అభినందించారు. అలాగే డిఆర్ఓ, ఈఆర్ఓలు కూడా బాగా పని చేశారని అభినందించారు.లి ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ తనకు ఎలక్షన్ అబ్జర్వర్ గా 19 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉందని, దేశంలో 9 రాష్ట్రాలకు ఎలక్షన్ అబ్జర్వర్ గా పని చేశానని తెలిపారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు ప్రతి ఒక్కరూ పోటీతత్వంతో పని చేయాలని, ముందస్తు ప్రణాళికతో టీం వర్క్ తో పనిచేసి రాష్ట్రంలో మన జిల్లా ఉత్తమ ఫలితాలను సాధించేలా చూడాలన్నారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026)లో ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓతో వచ్చి మాట్లాడాలని, వారికి సమస్య చెప్పాలని, దీనిని ఎలా పరిష్కరించాలి అని అడగాలని, సమస్యలను సజావుగా పరిష్కరించుకునేలా చూడాలని ఆదేశించారు. క్షేత్ర-స్థాయిలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బిఎల్వోల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. సమయపాలన ప్రకారం క్రాస్ వెరిఫికేషన్, క్రాస్ కమ్యూనికేషన్ చేయాలన్నారు. ఎస్ఐఆర్ డేటా నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, డేటా దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. డ్రాఫ్ట్ కాపీలను పరిశీలించకుండా ప్రచురించకూడదన్నారు.

# క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం

## ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.బి. విష్ణుమూర్తి

అనంత వైద్యం ఆగస్టు 31 (అనంత సూర్య) : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్.బి. విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సోమవారం సెకండ్ రోడ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్యాన్సర్ స్క్రీనింగ్, రెఫరల్, ఫాలోఅప్ మరియు పొగాకు నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. విష్ణుమూర్తి మాట్లాడుతూ... క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే సంపూర్ణంగా నయం చేయవచ్చని తెలిపారు. 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వేలో అనుమానిత కేసులను గుర్తించి వెంటనే ప్రతి మంగళవారము ప్రతి గురువారం ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు రెఫర్ చేయాలని సూచించారు. పొగాకు మరియు దాని ఉత్పత్తులకు దూరంగా ఉండటం ద్వారా భయంకరమైన క్యాన్సర్ వ్యాధులను నివారించుకోవచ్చని అన్నారు. సిగరెట్ లో ఉన్న 4000 రకాల రసాయనాలు నోరు, గొంతు, ఊపిరితిత్తులు, జీర్ణాశయ మరియు జననేంద్రియ క్యాన్సర్లకు ప్రధాన కారణమని తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన వారందరిచే పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ



కార్యక్రమంలో సెకండ్ రోడ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కావ్య జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు, వైద్య సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# పలుకు పలుకు.. అమ్మాయి కోసం పలుకు!

- రాప్తాడు పరిధిలో ఓ అమ్మవారి గుడి పూజారి వంచన
- ఒంటరి స్త్రీల బలహీనతతో మితిమీరిన అకృత్యాలు
- గుడికి వచ్చిన ఎంబీఏ చదివిన మహిళతో ప్రేమ, పెళ్లి
- ఏడాది తిరగకనే విడాకుల కోసం కేసు
- మరొక మహిళలతో సహజీవనం
- అనేక మందితో అక్రమ సంబంధాలు
- కామ వాంఛకు మహిళల బలి పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

**అనంతపురం, ఆగస్టు 31 అనంత సూర్య :**

అనంతపురం జిల్లా రాప్తాడు పరిధిలో ఒక చిన్న అమ్మవారి గుడి ఉంది. ఆ గుడి పూజారి బయటికి నుదుటన బొట్టు, భక్తి మాటలు. కానీ లోపల మాత్రం కామ వాంఛ ఎక్కువ అని.. అతని చేతిలో మోసపోయిన మహిళ ఆరోపిస్తోంది. అతని టార్గెట్ ఎవరో తెలుసా ? ఒంటరి స్త్రీలు. భర్త చనిపోయిన వాళ్ళు, భర్త వదిలేసిన వాళ్ళు, సమస్యలతో గుడికి వచ్చేవాళ్ళు. వారి బలహీనత నే పూజారి ఆయుధంగా చేసుకునే వాడు. "నీకు దోషం ఉంది, నేను పూజ చేస్తే పోతుంది.. నువ్వు ఒక్కదా నివే ఉండకూడదు, నీకు తోడు కావాలి" అంటూ మాటలతో నమ్మించే వాడు. అలాగే ఒకరోజు ఎంబీఏ చదివిన ఒక అమ్మాయి గుడికి వచ్చింది.

ఆరోగ్యం కోసం, మన శ్శాంతి కోసం, పూజారి ఆమెను చూడగానే కొత్త వల వేశాడు. "నువ్వు చాలా తెలివైనదానివి, నీకు నాలాంటి భక్తి ఉన్న భర్త కావాలి" అని ప్రేమ నాటకం మొదలుపెట్టాడు. ప్రేమ, ఆ తర్వాత పెళ్లి చేసుకున్నాడు. పెళ్లి అయి ఏడాది అయ్యింది. బాబు పుట్టాడు. పూజారి ఇంకో మహిళతో సహజీవనం చేస్తున్నాడు. అంతేకాదు.. గుడికి వచ్చే ఇంకా చాలా మంది మహిళలతో అక్రమ సంబంధాలు పెట్టుకున్నాడు. ప్రతి ఒక్కరికీ "నిన్నే ప్రేమిస్తున్నాను" అని చెప్పేవాడు. పెళ్లి చేసుకున్న తనను వదిలించుకోవడానికి విడాకుల కేసు వేశాడని బాధితురాలు వాపోతోంది.

తాను నిలదీస్తే, 'నీకు ఎవరూ లేరు, నువ్వు ఒంటరిదానివి, ఎవరు నమ్ముతారు ?' అని బెదిరిస్తున్నారని బాధితు రాలు ఏడుస్తోంది. తనకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మట్టి వినాయక ప్రతిమలను మాత్రమే

# ఏర్పాటు చేయండి

- వినాయక చవితి సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి
- సప్తగిరి సర్కిల్ వద్ద వినాయక చవిత ఉత్సవాలకు అంకురార్పణ
- ఈ అవకాశం వినాయకుడు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నా
- నగరంలో ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలు ఏర్పాటు చేయవద్దన్న ఎమ్మెల్యే
- నగరాన్ని ప్లాస్టిక్ రహిత అనంతగా మారుస్తున్నామన్న దగ్గుపాటి



***అనంతపురం, ఆగస్టు 31 అనంత సూర్య :***

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలనే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్ద వినాయక చవితి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండప నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో బీజేపీ, జనసేన, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో సప్తగిరి సర్కిల్ వద్ద ఏర్పాటు ఏర్పాటు చేసే వినాయక మండపానికి ప్రత్యేకత ఉందన్నారు. గత 44ఏళ్లుగా ఇక్కడ జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలకు ఈసారి నా చేతుల మీదుగా అంకురార్పణ జరగడం భగవంతుడు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇక్కడ ఉత్సవాలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు మా వైపు నుంచి ఉంటాయన్నారు. అలాగే వాతావరణ, నీటి కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే ప్రతిష్టించాలన్నారు. వాస్తవంగా మన సంస్కృతి, సాంప్రదాయల ప్రకారం మట్టి వినాయకులను మాత్రమే పూజించాలన్నారు. దీని వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన నీరు మాత్రమే కాకుండా పర్యావరణ కూడా కలుషితమవుతుందన్నారు. అనంతపురంని ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తున్నామని.. ఇందుకు ప్రజల సహకారం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, నాగన్న, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, ఉత్సవ కమిటీ సభ్యులు పరుచూరి రమేష్ బాబు, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, బిజెపి రాష్ట్ర నాయకుడు లలిత్ కుమార్, టిడిపి నాయకులు పొట్లూరి కేశవ నాయుడు, కురుబ నారాయణస్వామి, గోపాల్ గౌడ్, మారుతి కుమార్ గౌడ్, రంగా, దాసరి చంద్రకళ, ప్రశాంతి, నాయుడమ్మ, వడ్డే భవాని, దాడి రమేష్, సికిందర్, మణిరవి, బిల్డర్ రాము, మనోహర్ నాయుడు, రామకృష్ణ, ముస్తాక్, కదిరయ్య, టైలర్ సీను పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్ల భాగస్వామ్యం

# ఎంతో కీలకం

- జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలి
- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, ఆగస్టు 31 అనంత సూర్య :**

జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతో కీలకం. సమాజ ఆర్థికాభివృద్ధి తోపాటు... జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ బ్యాంకర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (ఐజఐ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక రకాలైన సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు వెంటనే రుణాలు అందించాలని, బ్యాంకు అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్హులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ విషయంలో లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. బ్యాంకు అధికారులు ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాల లక్ష్య సాధన కోసం.. సంబంధిత బ్యాంకు కంట్రోలర్లు సంబందిత అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ... ప్రోత్సాహకాన్ని అందిస్తూ.. ఆయా రంగాల్లో నైపుణ్య శిక్షణతో పాటు, పెట్టుబడి మొత్తాన్ని అందించేందుకు సహకరించాలన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల రైతు ప్రయోజక పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందేలా బ్యాంకు అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. రైతులకు వ్యవసాయ పంట రుణాలు, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, హౌసింగ్ తదితర ప్రాధాన్యతా రంగాలకు లక్ష్యం మేరకు రుణాలందించి జిల్లా ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలని బ్యాంకర్లను కోరారు. సెట్టూరు మండలం, సెంట్రల్ యూనివర్సిటీ పరిసర ప్రాంతం, అప్పిలేపల్లి తదితర బ్యాంకింగ్ అవసరాలు ఉన్న ప్రాంతాల్లో కొత్త బ్యాంకు శాఖలను ప్రారంభించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. రూడ్ సెట్ ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా యువత, కొత్త పారిశ్రామికవేత్తలు స్వయం ఉపాధి అవకాశాలను పొందడంతో పాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని చర్చించారు. ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు టర్మ్ లోన్లను, ముఖ్యంగా ఉద్యాన పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు రుణాలను విస్తృతంగా అందించాలని ఎంపీ, జేసీ బ్యాంకర్లకు సూచించారు. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. "ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త" అనే లక్ష్యంతో, వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో ఉద్ఘాటించారు.





కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం అనురాధ, ఎస్బిఐ ఆర్ఎం శశిధర్, యుబిఐ ఆర్ఎం వంశీకృష్ణ, ఆర్.బి.ఐ మేనేజర్ రామకృష్ణ, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏపీ విశ్వబ్రాహ్మణ సంఘం

# అధ్యక్ష అభ్యర్థిగా వీబీ భాస్కర్ బాబు





***అనంతపురం, ఆగస్టు 31 అనంత సూర్య :***

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో రాయలసీమ ప్రాంతం నుంచి వీబీ భాస్కర్ బాబును అధ్యక్ష అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది జనాభా ఉన్న విశ్వబ్రాహ్మణులందరూ "ఒకే కులం.. ఒకటే సంఘం" అనే నినాదంతో ఐక్యంగా ముందుకు సాగాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా తన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ సహకరించిన రాష్ట్రంలోని వివిధ విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులకు, ముఖ్యంగా ఏసీపీ కిరణ్ కుమార్, సోమల గురుప్రసాద్, ఎస్.ఆర్. నాగభూషణంలకు భాస్కర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఎన్నికల ప్రధాన లక్ష్యాలు, అజెండా :**

రాష్ట్రంలో ఉన్న విశ్వబ్రాహ్మణ ఉపకులాలన్నింటినీ ఒకే తాటిపైకి తెచ్చి, రాజకీయంగా, సామాజికంగా బలమైన శక్తిగా రూపుదిద్దడం.. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో విశ్వబ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత దక్కేలా పోరాడటం కమ్మర, వడ్రంగి, శిల్పి, స్వర్ణకార, కంచర తదితర పంచవృత్తులపై ఆధారపడి బతుకుతున్న చేతివృత్తిదారులకు ఆర్థిక చేయూత అందించడం.. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సంఘాన్ని పటిష్టం చేసి, యువతకు, మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం.. త్వరలో జరగనున్న ఈ ఎన్నికల ద్వారా విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా వీబీ భాస్కర్‌బాబు తన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

# అభివృద్ధిలో రాజీ లేదు.. సేవా కార్యక్రమాలు ఆపేది లేదు

అనంతపురం, ఆగస్టు 31 అనంత సూర్య: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి విషయంలో రాజీ లేకుండా పనిచేస్తున్నామని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అలాగే పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా సాగుతున్నాయన్నారు. మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకుడు పరిటాల రవీంద్ర 68వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని కనగానపల్లి మండలకేంద్రంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కక్కలపల్లి టమోటా మండీల నిర్వాహకుల సహకారంతో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని 6మండలాలలో ఉన్న చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం కల్పించే ఆలోచనతో.. రూ.18లక్షల విలువైన, 120 తోపుడు బండ్లను వ్యాపారులు సమకూర్చారు. వాటిని కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 50మంది చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే సునీత అందజేశారు. 7 లక్షల 50 వేల రూపాయల విలువైన బండ్లను ఇవ్వడంపై హర్షం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో రాప్తాడు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బోయపాటి సుధాకర్, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, కన్వీనర్లు పోతలయ్య, సుధాకర్ తో పాటు







కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పరిటాల రవి జయంతి సందర్భంగా చాలా ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రితో పాటు ధర్మవరంలో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. పరిటాల రవి పై అభిమానంతో ఇన్నేళ్లుగా తమకు అండగా ఉంటూ వస్తున్నారన్నారు. మీరు చూపుతున్న ప్రేమ ఎప్పటికీ మరవలేమన్నారు. మీ సహకారంతోనే తాను రాజకీయాల్లో రాణిస్తున్నట్టు చెప్పారు. అయితే పార్టీలో ఎవరైనా సరే కష్టపడే వారికే ప్రధాన్యత, పదవులు ఉంటాయన్నారు. గతంలోలా ఇప్పుడు పరిస్థితులు లేవన్నారు. ఏగ్రామంలో ఏం జరుగుతోంది, ఎవరు ఏం చేస్తున్నారు, ఎవరు ఏం మాట్లాడుతున్నారో కూడా తనకు తెలుసునన్నారు. కనగానపల్లి మండలంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ప్రతి గ్రామంలోనూ మనం చేసిన అభివృద్ధి కనిపిస్తోందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ విజయం కనగానపల్లి నుంచే ప్రారంభం కావాలన్నారు. రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం కల్పించి ఎంతో మేలు చేసిన నాయకుడు చంద్రబాబు అన్నారు. అయితే బస్సులు, సిబ్బంది సరిపోక మహిళలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించానని గుర్తు చేశారు. త్వరలోనే కొత్త బస్సులు, సిబ్బందిని నియమిస్తారన్నారు. మరోవైపు చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 16347ఉపాధ్యాయ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తే.. దానిపై సైకో జగన్ రెడ్డి విషం చిమ్ముతున్నారన్నారు. మనం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని ఎమ్మెల్యే సునీత పార్టీ శ్రేణులకు సూచించారు.

నెహ్రూ యువ కేంద్రంను

# ప్రక్షాళన చేయండి

- నిరుద్యోగుల ఐక్యవేదిక టీపీ రామన్న
- పీజీఆర్ఎస్‌లో జిల్లా అధికారులకు ఫిర్యాదుతో విన్నపాలు

***అనంతపురం, ఆగస్టు 31 అనంత సూర్య :***



నెహ్రూ యువ కేంద్రంలో చోటు చేసుకుంటున్న అవినీతి, అక్రమాలపై జిల్లా ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి ఆ నివేదికను కేంద్రానికి పంపేటట్లు చూసి నెహ్రూ యువ కేంద్రం ప్రక్షాళనకు కృషి చేయాలని నిరుద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షుడు టిపి రామన్న కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్‌లో ఈ సందర్భంగా ఆయన అక్కడి ఉన్నతాధికారులకు వినతితో కూడిన విన్నపాన్ని అందించారు. ఈ యువ కేంద్రంపై గతంలోనూ పలు పత్రికలు కథనాలు ప్రచురించాయని, ప్రస్తుతం **'అనంత సూర్య'** పత్రిక కూడా పలు ఆధారాలతో ఎన్నో సందేహాలను, సమాచార చట్టానికి తూట్లు పొడుస్తున్న వైనాన్ని స్పష్టంగా తెలియజేసిందని, యువతకు ఆదర్శంగా ఉండాల్సిన ఈ నెహ్రూ యువ కేంద్రం తప్పుదారిలో పోతుందన్న ఆరోపణకు చెక్ పెట్టాలంటే.. తక్షణం విచారణ జరిపించాలని ఆయన అధికారులను కోరారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405